క్లుప్తంగా

వైభవంగా జమాలయ్య స్వామి ఉరుసు



పూల చాదర్ సమర్పిస్తున్న భక్తులు

దువ్వూరు : మండల పరిధిలోని కృష్ణంపల్లె గ్రామంలో బుధవారం జమాలయ్య స్వామి ఉరుసును వైభవంగా నిర్వహించారు. ఉరుసు సందర్భంగా పెద్ద సంఖ్యలో ప్రజలు స్వామి వారి సమాధిని దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు, పూల చాదర్‌ను స్వామికి సమర్పించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాత్రి సత్యాహరిశ్చంద్ర నాటకం, చింతామణిలో భవాని పాత్ర నాటకాలను ప్రదర్శించారు. ఉరుసులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

పైప్‌లైన్ పనుల పరిశీలన



పైప్‌లైన్ పనులు పర్యవేక్షిస్తున్న సర్పంచ్

పోరుమామిళ్ల : పట్టణంలోని రెండు వీధుల్లో ప్రజల విజ్ఞప్తి మేరకు తాగునీరు సరఫరాకు నూతన పైప్‌లైన్ నిర్మాణం చేపట్టినట్లు సర్పంచ్ సుధాకర్ తెలిపారు. బుధవారం స్టార్ స్కూల్ వీధి, బెస్తవీధుల్లో పైప్‌లైన్ నిర్మాణం కొరకు జేసీబీతో పనులు చేయడం జరిగిందని వేసవిలో ప్రజలు ఇబ్బంది పడకుండా పైప్‌లైన్ ఏర్పాటు చేస్తున్నామన్నారు.

నేడు తహసీల్దార్ కార్యాలయం ప్రారంభం



ఆధునీకరించిన తహసీల్దార్ కార్యాలయం

ప్రొద్దుటూరు : ప్రొద్దుటూరు మండల తహసీల్దార్ కార్యాలయాన్ని రూ.14 లక్షలతో ఆధునికీకరించారు. ఈ కార్యాలయాన్ని జమ్మలమడుగు ఆర్డీఓ శ్రీనివాసులు గురువారం ఉదయం ప్రారంభించనున్నారు. వందేళ్ల క్రితం బ్రిటిష్ హయాంలో ప్రొద్దుటూరు మండల రెవెన్యూ కార్యాలయాన్ని నిర్మించారు. నాటి నుంచి నేటి వరకు కార్యాలయాన్ని ఆధునీకరించకపోవడంతో అధికారులు, సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. కలెక్టర్ విజయరామరాజు తహసీల్దార్ కార్యాలయ ఆధునీకరణ కోసం రూ.14లక్షలు నిధులు మంజూరు చేయడంతో కార్యాలయం కొత్త రూపు సంతరించుకుంది.

డ్వాక్రా మహిళలకు రూ.3కోట్ల రుణాలు



మండల సమాఖ్య అధ్యక్షురాళ్లను సన్మానిస్తున్న మహిళలు

చాపాడు : అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని మండల కేంద్రమైన చాపాడులో బుధవారం 20 స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ.3 కోట్ల రుణాల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళలకు వివిధ క్రీడా పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. మండల సమాఖ్య అధ్యక్షురాళ్లుగా పని చేసిన శ్యామల, సుమలతను ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో యూనియన్ బ్యాంకు మేనేజరు రాజశేఖర్ రెడ్డి 20 స్వయం సహాయక సంఘాల సభ్యులకు బ్యాంకు లింకేజ్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డ్వాక్రా ఏపీఎం వెంకట రమణ, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్సీ ఎన్నికలపై సమీక్షా సమావేశం

దువ్వూరు : మండల కేంద్రంలోని దువ్వూరులోని వీవీ స్వామి కల్యాణ మండపంలో గురువారం ఉదయం 9 గంటలకు ఎమ్మెల్సీ ఎన్నికలపై సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి బుధవారం తెలిపారు. సమావేశంలో ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి పాల్గొంటారని పేర్కొన్నారు.

డాక్టర్ వరలక్ష్మికి సన్మానం

ప్రొద్దుటూరు క్రైం : అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా ఐఎంఏ హాల్‌లో బుధవారం సాయంత్రం సీనియర్ గైనకాలజిస్టు డాక్టర్ వరలక్ష్మిని వైద్యులు సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరలక్ష్మి 45 ఏళ్లుగా ప్రొద్దుటూరు ప్రజలకు సేవలు అందిస్తున్నారన్నారు. డాక్టర్ వరలక్ష్మి మాట్లాడుతూ ప్రాక్టీస్ ప్రారంభించిన కొత్తలో మత్తు డాక్టర్లు ఉండేవారు కాదన్నారు. దీంతో మత్తు కూడా గైనకాలజిస్టులే ఇచ్చుకోవాల్సిన పరిస్థితి ఆనాడు ఉండేదని చెప్పారు. 45 ఏళ్లలో వృత్తి పరంగా ఎన్నో మార్పులు వచ్చాయన్నారు. మహిళలు ఇప్పుడు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారని తెలిపారు. ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ ఈశ్వరరెడ్డి, సెక్రటరి హరీష్, వైద్యులు నాగదస్తగిరిరెడ్డి, రంగారెడ్డి, సాయిప్రసాద్, పద్మలత, ప్రతిమ, ఎంఎల్ఎన్ నారాయణరెడ్డి, సల్మా, హేమలత పాల్గొన్నారు.

త్యాగానికి ప్రతిరూపం ఆమె



మహిళా నేతలను సన్మానిస్తున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి



పద్మశాలి కార్పొరేషన్ చైర్‌పర్సన్ జింకా విజయలక్ష్మిని సన్మానిస్తున్న దృశ్యం



2కే రన్‌ను ప్రారంభిస్తున్న ఏఎస్పీ ప్రేరణకుమార్

- ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి
- ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

ప్రొద్దుటూరు : ప్రేమ, త్యాగం, ఓర్పుకు ప్రతిరూపం మహిళ అని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయ సభాభవనంలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా నేతలకు సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తన ప్రాణాన్ని పణంగా పెట్టి మరో ప్రాణానికి జీవం పోసి త్యాగానికి మరో పేరుగా నిలిచిందన్నారు. కుటుంబ సభ్యుల సంతోషానికి ఎంతో ఓర్పు సహనంతో సంసార జీవితాన్ని నిలబెట్టుకుంటుందని తెలిపారు. మహిళలకు అన్ని రకాలుగా ప్రోత్సాహం అందించినప్పుడే నిజమైన మహిళా దినోత్సవం అని పేర్కొన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, పద్మశాలి కార్పొరేషన్ చైర్‌పర్సన్ జింకా విజయలక్ష్మి, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ జేష్టాది శారద, దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ నాగలక్ష్మి, కో ఆపరేటివ్ కన్స్యూమర్స్ స్టోర్స్ అధ్యక్షురాలు గజ్జల కళావతి, కౌన్సిలర్లు రావులకొల్లు అరుణ, గుర్రం లావణ్య, ద్వార్శల భారతి, పందిటి సరోజమ్మ, జయంతి, రాగుల శాంతి, అలవలపాటి అరుణాదేవి, గరిశపాటి లక్ష్మీదేవి, నాయకురాలు గుమ్మళ్ల పద్మావతిలను ఘనంగా సత్కరించారు. వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్లు వరికూటి ఓబుళరెడ్డి, భూమిరెడ్డి వంశీధర్‌రెడ్డి, నాయకులు ద్వార్శల భాస్కర్‌రెడ్డి, రాగా నరసింహారావు, హిదాయత్, ద్వార్శల గురునాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు క్రైం : మహిళలు అవనిలో సగభాగమని రెండవ వార్డు కౌన్సిలర్ ద్వార్శల భారతి తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం సిర్డ్ సొసైటి ఆధ్వర్యంలో వైఎంఆర్‌కాలనీలోని పట్టణ ఆరోగ్యకేంద్రంలో సమావేశం ఏర్పాటు చేశారు. మహిళలు మరింత చైతన్య వంతులై ముందుకు సాగాలన్నారు. అనంతరం కౌన్సిలర్‌ను సిర్డ్ సొసైటీ సభ్యులు సన్మానించారు. డాక్టర్ శివప్రసాద్‌రెడ్డి, సిర్డ్ సొసైటీ అధ్యక్షుడు ఎంవీ సుబ్బారెడ్డి, కార్యదర్శి ఒంటెద్దు చెన్నమ్మ, సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు కల్చరల్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని బుధవారం పట్టణంలోని పలు విద్యాసంస్థలు, స్వచ్ఛంద సేవాసంస్థల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక బ్రాహ్మణ సేవాసంఘం కార్యాలయంలో మహిళాదినోత్సవం సందర్భంగా మహిళల ప్రాముఖ్యతను పలువురు వివరించారు. కవయిత్రి కోటా దుర్గాభవాని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు విశాలాక్షి, కార్యదర్శి గాయత్రి, బ్రాహ్మణ సేవాసంఘం మాజీ అధ్యక్షుడు కంబగిరిరావు, అధ్యక్షుడు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక గౌతమి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో పద్మశాలి కార్పొరేషన్ చైర్‌పర్సన్ జింకా విజయలక్ష్మి ప్రసంగించారు. అనంతరం జింకా విజయలక్ష్మి, ఏఎస్పీ ప్రేరణ కుమార్ లను ఘనంగా సన్మానించారు. రాయలసీమ వ్యాయామ కళాశాలలో నిర్వహించిన వేడుకల్లో డాక్టర్ కవితాప్రసన్న, డాక్టర్ పద్మజారెడ్డి పాల్గొని మహిళల ప్రాముఖ్యతను వివరించారు. వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందచేశారు

మొల్ల సాహితీ పీఠం ఆధ్వర్యంలో..

మొల్లమాంబ మహిళలు అబలలు కాదు సబలలని ఆనాడే నిరూపించారని అవధాని నరాల రామారెడ్డి పేర్కొన్నారు. స్థానిక వెంకటేశ్వర డిగ్రీకాలేజీలో మొల్ల సాహితీ జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొల్లమాంబను వెలుగులోకి తెస్తూ గానుగపెంట హనుమంతరావు చేస్తున్న సాహితీ సేవను అభినందించారు. కవయిత్రి కోటా దుర్గా భవాని, లక్ష్మీ నాథరావు దంపతులను సన్మానించారు. పుట్టపర్తి సాహితీ పీఠం ప్రధాన కార్యదర్శి జింకా సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షుడు సాధు గోపాలకృష్ణ, కళాశాల కరస్పాండెంట్ హరినారాయణ తదితరులు పాల్గొన్నారు.

■ స్థానిక అమృతానగర్‌లోని సచివాలయంలో చైతన్య మహిళా సంఘం ఆధ్వర్యంలో, స్థానిక ఎస్‌వీవీ ఆక్యూపంక్చర్ క్లీనిక్‌లో మురుకూటి సేవా సంస్థ ఆధ్వర్యంలో, సరస్వతి విద్యామందిరంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. వివిధ పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందించారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చైర్‌పర్సన్ కళావతి, జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటరమణారెడ్డి, పట్టణాధ్యక్షుడు శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడు లక్ష్మన్న, తుకారం, రామతులశమ్మ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలి : ప్రొద్దుటూరు ఏఎస్పీ ప్రేరణాకుమార్

ప్రొద్దుటూరు క్రైం : ఆత్మవిశ్వాసంతో మహిళలు ముందడుగు వేయాలని ప్రొద్దుటూరు ఏఎస్పీ ప్రేరణాకుమార్ తెలిపారు. అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా బుధవారం ఉదయం 2 కే రన్ నిర్వహించారు. త్రీ టౌన్ పోలీస్‌స్టేషన్ నుంచి కొర్రపాడు రోడ్డులోని టీవీఆర్ పెట్రోల్ బంకు వరకు 2 కే రన్ కొనసాగింది. 2 కే రన్‌లో మంచి ప్రతిభ కనబరచిన మహిళా కానిస్టేబుళ్లకు ఏఎస్పీ బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో సీఐలు నారాయణయాదవ్, ఇబ్రహీం, రాజారెడ్డి, మధుసూదన్‌గౌడ్,ఎస్‌ఐలు, మహిళా కానిస్టేబుళ్లు, ఎన్‌సీసీ క్యాడెట్లు, కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్ష పాసైన అభ్యర్థులు పాల్గొన్నారు. సాయంత్రం పోలీసుల ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు.

ఎన్జీఓహోంలో..

స్థానిక ఎన్జీఓహోంలో బుధవారం ఏపీ ఎన్జీఓ అసోసియేషన్, మహిళా విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళాదినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ నిఖిల మాట్లాడారు. ఎన్జీఓ అధ్యక్షుడు కేజే రఘురామిరెడ్డి, మహిళా విభాగం కన్వీనర్ జి సుజాత, ఎన్జీఓ అసోసియేషన్ కోశాధికారి ఈ ప్రమీల, ఉపాధ్యక్షులు పీ సంధ్యారాణి, జయంతికుమారి, సంయుక్త కార్యదర్శి సంధ్యారాణి, సభ్యులు దీప్తి, సరస్వతమ్మ పాల్గొన్నారు.

సమతా క్యాంటీన్‌లో..

జిల్లా ఆస్పత్రి ఆవరణంలోని సమతా క్యాంటీన్‌లో మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. క్యాంటీన్‌లో పని చేస్తున్న మహిళలకు నిర్వాహకురాలు లక్ష్మీదేవి బట్టలు అందచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెప్మాసీఓ విమల హాజరయ్యారు.

మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి

బద్వేలు అర్బన్ : మహిళలు అన్ని రంగాలలో రాణిస్తూ ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని అప్పుడే సమాజంలో తమకంటూ ఒక ప్రత్యేకత, గుర్తింపు లభిస్తుందని ఆర్డీఓ ఆకులవెంకటరమణ, మైదుకూరు డీఎస్పీ ఎస్.ఆర్.వంశీధర్‌గౌడ్‌లు తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో 2 కేరన్‌ను వారు ప్రారంభించి మాట్లాడారు. సృష్టికి స్త్రీలే మూలమన్నారు. అనంతరం 2కే రన్‌లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో రూరల్ సీఐ హనుమంతనాయక్, ఎస్ఐలు కత్తివెంకటరమణ, శ్రీకాంత్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మెప్మా ఆధ్వర్యంలో

మెప్మా మహిళలు స్థానిక ఎన్‌జీవో కాలనీలోని నగర, ఉప్పర కార్పొరేషన్ చైర్‌పర్సన్ కార్యాలయంలో చైర్‌పర్సన్ గానుగపెంటరమణమ్మను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఆధునిక సమాజాభ్యుదయానికి, నూతన చైతన్యానికి ప్రతిబింబాలుగా మారాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో మెప్మా మహిళలు పాల్గొన్నారు.

మహిళలే సమాజ సారథులు

బద్వేలు : నేటి ఆధునిక సమాజంలో మహిళలు అన్ని రంగాలను సమర్థవంతంగా నిర్వహించి ప్రసంశలు అందుకుంటున్నారని ఓఎల్ఎఫ్ ప్రధానోపాధ్యాయులు చిత్తా ఆరోగ్యరాణి తెలిపారు. మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం పోరుమామిళ్లలోని కస్తూర్బా పాఠశాలలో ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్, మదర్‌థెరిస్సా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఆమె మాట్లాడారు. విద్యార్థినులు ఇప్పటి నుంచే లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలన్నారు. బ్రస్లేడ్ బ్రయాన్ ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ మౌనికరెడ్డి, ట్రస్టు ప్రతినిధి ప్రజ్వలారెడ్డి శారీరక ఎదుగుదల, రుతుక్రమం విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థినులకు వివరించారు. చిత్తా థామస్‌రెడ్డి, డాక్టర్ గీతా ఎరువ సహకారంతో విద్యార్థినులకు శానిటరీ నాప్‌కిన్స్ అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, ఏఎన్ఎం తదితరులు పాల్గొన్నారు.

కాశినాయన : నరసాపురంలోని స్త్రీశక్తిభవన్‌లో బుధవారం మండల సమాఖ్య అధ్యక్షురాలు బేబీ అధ్యక్షతన అంతరాష్ట్రీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడవాలని, మహిళల పట్ల వారు చేసే పని విధానాలకు ప్రతిఒక్కరు సహకరించాలని తెలిపారు. అనంతరం మహిళలకు ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఏపీఎం వీరాంజనేయులు బహుమతులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీసీలు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

పోరుమామిళ్లలో..

పోరుమామిళ్ల : స్థానిక జీబీనగర్ కాలనీలో బుధవారం ఐద్వా ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవంలో పాల్గొన్న ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు గౌసియాబేగం మాట్లాడారు. మహిళలు అన్ని రంగాల్లో పనిచేస్తున్నారని మహిళలకు రక్షణ కల్పించి, చట్టసభల్లో మరింత ప్రాధాన్యత కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఐద్వా మండల సభ్యులు వెంకటసుబ్బమ్మ, మున్నీ, వెంకటలక్షుమ్మ తదితరులు పాల్గొన్నారు.



సమతా క్యాంటీన్‌లో దుస్తులు అందజేస్తున్న సీఓ విమల, లక్ష్మీదేవి



కోటా దుర్గాభవాని, లక్ష్మీనాథరావు దంపతులను సన్మానిస్తున్న నరాల రామారెడ్డి, గానుగపెంట హనుమంతరావు

మహిళా సంరక్షణకు ప్రభుత్వం కృషి

మైదుకూరు : మహిళా సంరక్షణకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని అర్బన్ సీఐ బీవీ చలపతి తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం సాయంత్రం కళాశాల విద్యార్థులు, మహిళా పోలీసులతో పట్టణంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అనంతరం రాయల కూడలిలో మానవహారంగా ఏర్పడ్డారు. ఈ సందర్భంగా సీఐ చలపతి మాట్లాడుతూ పురుషులతో సమానంగా వేతనం కోసం పోరాడి మహిళలు విజయం సాధించిన రోజుకు గుర్తుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామని తెలిపారు. మహిళలు బాధ్యతతో మెలుగుతూ హక్కుల కోసం పోరాడాలని సూచించారు. ప్రభుత్వం దిశ యాప్‌తో మహిళలకు భద్రతను కల్పిస్తోందని చెప్పారు. విద్యార్థినులు ఆపద సమయాల్లో దిశ యాప్ వినియోగించి పోలీసుల సహాయం పొందాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ పాండురంగారెడ్డి, సిబ్బంది, మేధా డిఫెన్స్ అకాడమి విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్టీసీ డిపోలో మహిళా దినోత్సవం

మైదుకూరు : మైదుకూరు ఆర్టీసీ డిపోలో బుధవారం మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ రామకృష్ణ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణిస్తున్నారని అన్నారు. మహిళా కండక్టర్లను సత్కరించారు. కార్యక్రమంలో ఎస్టీఐ మంజుల తదితరులు పాల్గొన్నారు.



కొవ్వొత్తులతో విద్యార్థుల మానవ హారం



బద్వేలులో 2కే రన్‌ను ప్రారంభిస్తున్న ఆర్డీఓ, డీఎస్పీ

ముగిసిన మున్నెల్లి అంకాలమ్మ బ్రహ్మోత్సవాలు

బి.కోడూరు : మండలంలోని మున్నెల్లి గ్రామ సమీపాన సగిలేరు ఒడ్డున వెలసిన మున్నెల్లి అంకాలమ్మ బ్రహ్మోత్సవాలు బుధవారం వైభవంగా ముగిశాయి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త ఓ.ప్రభాకర్‌రెడ్డి, ఎంపీటీసీ మాధవరెడ్డిల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సుడిబండి, బోడుగుండుపల్లెకు చెందిన సుడిబండ్లు చూపరులను ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా కేశాపురం గ్రామానికి చెందిన నగదా, కుంకుమ బండి పలువురిని ఆకర్షించాయి. పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన బండలాడుగు పోటీలను ఆలయ ధర్మకర్త ప్రారంభించారు. ఈ పోటీల్లో కాశినాయన మండలం ఆనుమోరుపల్లె గ్రామానికి చెందిన శీలం జగన్‌మోహన్‌రెడ్డికి చెందిన వృషభాలు పుల్లలచెరువు ప్రభాకర్‌రెడ్డి అందజేసిన రూ.40,116లు మొదటి బహుమతిని, ప్రకాశం జిల్లా బేస్తవారిపల్లె మండలం జేసీఅగ్రహారం గ్రామానికి చెందిన లక్కు మనేశ్వరయ్యకు చెందిన వృషభాలు సి.నాగేశ్వర్‌రెడ్డి అందజేసిన రూ.20,116లు రెండవ బహుమతిని, ప్రకాశం జిల్లా, సుంకేసుల గ్రామానికి చెందిన మద్దిపాటిశ్రీనివాసులుకు చెందిన వృషభాలు డి.సుబ్బరామిరెడ్డి అందజేసిన రూ.10,116లు మూడవ బహుమతిని గెలుచుకున్నాయి. బండలాగుడు పోటీలకు సంబంధించిన బండను దేవినేనిపెద్దసుబ్బారెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారులు రామసుబ్బారెడ్డి, నాగసుబ్బారెడ్డి, రామసుబ్బారెడ్డిలు శాశ్వత విరాళంగా అందజేశారు. ఈ బహుమతులను ఆలయ ధర్మకర్త చేతులమీదుగా వృషభ యజమానులకు ప్రదానం చేశారు.



ప్రత్యేక అలంకరణలో అంకాలమ్మ

ఆలయానికి విరాళం

ప్రొద్దుటూరు : చెన్నమరాజుపల్లె రోడ్డు అమృతానగర్ సమీపంలో 17 అడుగుల ఎత్తైన ఆంజనేయస్వామి విగ్రహం ఏర్పాటుకు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి రూ.3లక్షలు అందించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయ సభాభవనంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రొద్దుటూరు నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లే క్రమంలో రోడ్డులో ఎత్తైన ఆంజనేయస్వామి విగ్రహం ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ఆంజనేయస్వామి విగ్రహాన్ని తయారు చేసిన వ్యక్తి ప్రొద్దుటూరు వాసి కావడం అభినందనీయమన్నారు. రూ.5.20 లక్షలతో విగ్రహాన్ని రామసుబ్బారెడ్డి అందించగా, నీలాపురం సుబ్బారెడ్డి 5 సెంట్ల స్థలాన్ని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి కుటుంబం పేరుతో అందించడం సంతోషకరమన్నారు. ఎమ్మెల్యే రూ.3 లక్షలను మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, మహిళా కౌన్సిలర్ల చేతుల మీదుగా ఆంజనేయస్వామి దేవస్థానం కమిటీ సభ్యులకు అందించారు. కౌన్సిలర్లు వరికూటి ఓబుళరెడ్డి, మహిళా కౌన్సిలర్లు, ఆంజనేయస్వామి దేవస్థానం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మల్లన్న సన్నిధిలో ఎమ్మెల్యే పూజలు

మైదుకూరు : శ్రీశైలం శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామిని బుధవారం ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి సతీసమేతంగా దర్శించుకున్నారు. దేవస్థానం బోర్డు సభ్యురాలు మైదుకూరుకు చెందిన సూరిశెట్టి మాధవిలత, సూరిశెట్టి ప్రసాద్ దంపతులకు ఈ సందర్భంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, ప్రభావతమ్మ దంపతులను స్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యే దంపతులకు తర్ధీ ప్రసాదాలు అందజేశారు. సూరిశెట్టి ప్రసాద్ ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి స్వామి జ్ఞాపికను అందజేశారు.



ఎమ్మెల్యే రఘురామిరెడ్డికి స్వామి జ్ఞాపికను అందిస్తున్న సూరిశెట్టి ప్రసాద్


మాదిగలలో చైతన్యం కలిగించాలి

పోరుమామిళ్ల : మాదిగలలో చైతన్యం కలిగించాలని బాబు జగ్జీవన్‌రామ్ ఆశయసాధన సమితి అధ్యక్షుడు సగిలి జాకోబ్ తెలిపారు. బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన మాదిగ ఉద్యోగులు, విద్యావంతులు, నిరుద్యోగులు, యువకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పోరుమామిళ్లలో జగ్జీవన్‌రామ్ విగ్రహం ఏర్పాటు చేయాలని, పోరుమామిళ్ల, బద్వేలులో కమ్యూనిటీ హాల్లు ఏర్పాటు చేయాలని అలాగే తదితరవి సమావేశంలో తీర్మాణం చేశారు. సమావేశంలో వివిధ దళిత సంఘాల నేతలు ముండ్లపాటి పిచ్చయ్య, రాయప్ప, సింహరాయలు, జయపాల్, మరియదాసు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి రవీంద్రారెడ్డి గెలుపునకు విస్తృత ప్రచారం

బద్వేలు అర్బన్ : పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలో ఉన్న వెన్నపూస రవీంద్రారెడ్డికి మద్దతుగా బుధవారం పట్టణంలో అన్నమయ్య అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ గురుమోహన్, మున్సిపాలిటీ కన్వీనర్ ఈగయద్దారెడ్డిల ఆధ్వర్యంలో కోటవీధి, అబ్బరాతివీధి, అగ్రహారం, గాండ్లవీధి సచివాలయాల పరిధిలో ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 1.30 లక్షల సచివాలయ ఉద్యోగాలు కల్పించడంతో పాటు ప్రొబేషన్ కూడా డిక్లర్ చేశారని గుర్తుచేశారు. కార్యక్రమంలో ఆయా వార్డుల ఇన్‌చార్జిలు సింగసానిశివయ్య, బిజ్జంరమణ, చిన్ని, అశోక్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.


గోపవరం : పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూసరవీంద్రారెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి రామచంద్రారెడ్డిల గెలుపు కోసం బుధవారం మండలంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గోపవరం మల్లికార్జునరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ పుల్లయ్యల ఆధ్వర్యంలో రాచాయపేట గ్రామ సచివాలయం పరిధిలోని గ్రామాల్లో గ్రాడ్యుయేట్ ఓటర్లను కలుసుకుని ఎమ్మెల్సీ అభ్యర్థి రవీంద్రారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో బూత్ కన్వీనర్లు రవిచంద్రారెడ్డి, హరికృష్ణారెడ్డి, శివారెడ్డి, మాజీ ఎంపీటీసీ సాంబశివారెడ్డి, మాజీ సర్పంచ్‌లు వెంకటసుబ్బయ్య, గుమ్మడి, ఎస్సీ సెల్ కన్వీనర్ తిరుపాలు, పార్టీ నాయకులు సుందర్ రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రాజుపాలెం : వెన్నపూస రవీంద్రారెడ్డిని గెలిపించాలని కోరుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

బి.కోడూరు : మండలంలోని తంగేడుపల్లె పంచాయతీ పరిధిలో బుధవారం పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూసరవీంద్రారెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని జేసీఎస్ మండల ఇన్‌చార్జి పి.నరసింహారెడ్డి, వైస్‌ఎంపీపీ చంద్రశేఖర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పి.కేశవరెడ్డి, పి.వెంకటసుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ రాజగోపాల్‌రెడ్డి, వెంకటసుబ్బయ్యలు ఓటర్లను అభ్యర్థించారు.

కలసపాడు : మండలంలోని ఎగువతంబళ్ళపల్లె, సింగరాయపల్లె, తెల్లపాడు, దూలంవారిపల్లె, కొండపేట గ్రామాల్లో బుధవారం వైఎస్సార్‌సీపీ మండల నాయకులు పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూసరవీంద్రారెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ అంకన గురివిరెడ్డి, మాజీ ఎంపీపీ సూదారామకృష్ణారెడ్డి, మాజీ జెడ్పీటీసీ సుదర్శన్, ఎంపీపీ బి.నారాయణయాదవ్, సింగిల్‌విండో అధ్యక్షుడు పురుషోత్తంరెడ్డి, గృహసారథుల మండల కన్వీనర్ చిత్తారాజశేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ దామోదర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



లింగాలదిన్నెపల్లెలో ప్రచారం చేస్తున్న నాయకులు

రాజుపాలెం : పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న వెన్నపూస రవీంద్రారెడ్డిని గెలిపించాలని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గుద్దేటి రాజారాంరెడ్డి, సచివాలయ కన్వీనర్ వెలవలి శేఖర్ రెడ్డి ఓటర్లను కోరారు. మండలంలోని అర్కటవేముల, సోమాపురం, గోపాయపల్లె, కుమ్మరపల్లె, వెల్లాల, పగిడాల గ్రామాల్లో బుధవారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం చేశారు. గోపాయపల్లె సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు సిద్ధి రమణారెడ్డి, లక్కిరెడ్డి వెంకటరెడ్డి, కసిరెడ్డి మధుసూదన్ రెడ్డి, మార్కెట్‌యార్డు డైరెక్టర్ శ్రీను, రంగయ్య , బలరాంరెడ్డి, భాస్కర్ రెడ్డి, రమణ పాల్గొన్నారు.

అట్లూరు : పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి రామచంద్రారెడ్డిలను గెలిపించాలని సచివాలయాల మండల కన్వీనర్లు తెలిపారు. మండల పరిధిలోని చౌటపల్లి, కమలకూరు, మణ్యంవారిపల్లి గ్రామాలలో బ్యాలెట్‌న మూనా పత్రాలను పంపిణీ చేయడంతో పాటు విస్తృతంగా ప్రచారం చేశారు. కార్యక్రమంలో కన్వీనర్లు మణ్యం మల్లికార్జునరెడ్డి, బ్రహ్మానందరెడ్డి, కమలకూరు సర్పంచు చిట్టిబోయిన సుబ్బయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యుడు శ్రీరాములు, రిటైర్డు ఉపాధ్యాయుడు తిరుపాల్‌రెడ్డి, మండల వైఎస్సార్ సీపీ నాయకులు రెడ్డెయ్య, శ్యామయ్య తదితరులు పాల్గొన్నారు.

మొదటి ప్రాధాన్యత ఓటు వేయండి

బద్వేలు : వైఎస్సార్‌సీపీ మద్దతు తెలిపిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి రవీంద్రారెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి రామచంద్రారెడ్డిలకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని పోరుమామిళ్ల మండల సచివాలయ కన్వీనర్ల మండల కో ఆర్డినేటర్ కల్లూరు రమణారెడ్డి, జడ్పీటీసీ ముత్యాల ప్రసాద్ కోరారు. ఆయన బుధవారం వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి మండలంలోని గానుగపెంట, ఎస్ వెంకటరామాపురం, చల్లగిరిగెల, సిద్దవరం, రాజాసాహెబ్‌పేట, చిన్నయ్యగ్రశాల పంచాయతీల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు వెంగల్‌రెడ్డి, గానుగపెంట సర్పంచు వీరభద్రుడు, ఆయా పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

ఖాజీపేటలో విస్తృతంగా ప్రచారం

ఖాజీపేట : పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నుపూస రవీంద్రారెడ్డి విజయం తథ్యమని, విద్యావంతులు అందరూ వైఎస్సార్ సీపీ వైపే ఉన్నారని ఏపీ ఐఐసీ డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి అన్నారు. ఖాజీపేట మేజర్ పంచాయతీలో గంగాధర్‌రెడ్డి, ఉప మండలాధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, మండల కన్వీనర్ మురళీమోహన్‌రెడ్డిలు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని విస్తృతంగా చేపట్టారు. ప్రతి ఓటరును కలసి పార్టీ మద్దతు తెలిపిన అభ్యర్థి విజయం కోసం ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.

జోరుగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

బ్రహ్మంగారిమఠం: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం బుధవారం బి.మఠం మండలంలో ఎంపీపీ సి.వీరనారాయణరెడ్డి, జెడ్పీటీసీ ఎం.రామగోవిందరెడ్డి ఆధ్వర్యంలో ముమ్మర ప్రచారం నిర్వహించారు. ముందుగా రేకలకుంట, సోమిరెడ్డిపల్లె, తోట్లపల్లె, మల్లేపల్లె, పంచాయతీలలో పట్టభద్రులను కలిసి ఓట్లను అభ్యర్థించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 13న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బ్రహ్మంగారిమఠం మండలం నుంచి అత్యధిక మెజార్టీ సాధిస్తామన్నారు. కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షుడు నేలటూరు సుబ్బారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మేకల రత్నకుమార్‌యాదవ్, వలంటరీల మండల కన్వీనర్ కూనపులి రాజానాయుడు. మండల ఉపాధ్యక్షురాలు సుహాసిని, సర్పంచ్‌లు సురేష్, రామయ్య, లక్ష్మీదేవి, ఓబుల్‌రెడ్డి, మణ్యం శంకర్‌రెడ్డి, బసిరెడ్డి, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.